నమస్తే తెలంగాణ
మహబూబ్‌నగర్
నారాయణపేట
8 | మహబూబ్‌నగర్, సోమవారం 19 మే 2025 | MAHABUBNAGAR NARAYANPET

పేరు గొప్ప.. ఊరు దిబ్బ

కొండారెడ్డిపల్లి గ్రామం వ్యూ

కొండా రెడ్డిపల్లి గ్రామా కి వేస్తున్న నాలుగు లేన్ల రోడ్డు

- సీఎం గ్రామంలో అన్నీ సమస్యలే..
- భూసేకరణ లేకుండానే రోడ్డు వెడల్పు పనులు
- ఉపాయం లేకుండా అపాయం తెచ్చిన అభివృద్ధి
- సీఎం రాకతోనైనా ప్రజలకు విముక్తి కలిగేనా..?

మహబూ బ్‌నగర్, మే 18 (నమస్తే తెలంగాణ ప్రతి నిధి) : సీఎం రేవంత్‌రెడ్డికి జన్మనిచ్చిన కొండారెడ్డిపల్లి కన్నీరు పెడుతున్నది. ఉపాయం లేకుండా చేపట్టిన అభి వృద్ధి పనులు గ్రామస్తులకు అపా యాన్ని తెచ్చిపెడుతున్నా యి. సీఎం మెప్పు కోసం అధికారులు తాపత్రయ పడు తున్నారు తప్పా క్షేత్ర స్థాయిలో సమ స్యలు పరిష్కరిం చడం లేదనే ఆరోపణలు విని పిస్తున్నాయి. జాతీయ రహదారి కొండా డ్డిపల్లి గేటు నుంచి కొండా డ్డిపల్లి సరి హద్దుల వ రకు చేపట్టిన నాలుగు లేన్ల రహదారి పనుల నుంచి మో డల్ సోలార్ వరకు చేపట్టిన అభివృద్ధి పనులు నిర్లక్షానికి నిలు వుద్దంగా నిలిచాయనే వార్తలు బాహా టంగా విని పి స్తున్నాయి. నాలుగులేన్ల రోడ్డు నిర్మాణానికి భూసేకరణ చే యకుం డానేపనులు చేపట్టడంతో భూములు కోల్పోయి న రైతులు కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. కొత్త మీటర్ల పేరుతో విద్యుత్ సిబ్బంది రూ.లక్షలు వసూలు చేశారనే ఆరోప ణలు విని పిస్తున్నాయి.

కొండారెడ్డిపల్లి చారిత్రక నేపథ్యం..

నాగ ర్‌కర్నూల్ జిల్లా వంగూర్ మండలం కొండారెడ్డిప ల్లికి చారిత్రక నేపథ్యం ఉన్నది. నిజాం ప్రభుత్వం కొండా రెడ్డిప ల్లి అత్రాఫ్ బల్ధా(పట్టణ)జిల్లాలో చేర్చింది. సుమతి శతక కర్త బద్దెన కొండా డ్డెపల్లిలో వ్యవసాయ క్షేత్రాన్ని ఏర్పాటు చేసుకున్నాడని స్థానికులు అంటారు. బెబ్బులి యుద్ధానికి రంగినేని వారికి బలగాలను సమ కూర్చిన గ్రామం. తెలంగాణ సాయుధ పోరా టానికి వీరుల్ని అం దిం చిన గ్రామం కొండారెడ్డిపల్లి. ఇంతటి పేరున్న గ్రామం నుంచి ముఖ్యమంత్రిగా రేవం త్‌రెడ్డి బాధ్యతలు చేపట్ట డంతో గ్రామస్తులు ఎంతో సంబురప డిపో యారు.

కాంట్రాక్టర్లకు కాసులు కురిపించే పనులు..

కొండా డ్డెప ల్లిలో చేపట్టిన అభివృద్ధి పనులు కాంట్రా క్టర్లకు కాసులు కురిపించేలా ఉన్నాయని స్థానికులు ఆందో ళన వ్యక్తం చేస్తున్నారు. కొండా డ్డెపల్లి గేట్ నుంచి గ్రామం లోకి వేస్తున్న నాలుగులేన్ల రోడ్డు నిర్మాణంలో పలు అవక తవక లు జరిగాయనే ఆరోప ణలు విని పిస్తున్నాయి. భూసే కరణ లేకుండా, ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా, బెది రించి రోడ్డు నిర్మాణం చేప ట్టాలని రైతులు కన్నీళ్లు పెట్టుకుం టున్నారు. 6కిలోమీటర్ల నాలుగు లేన్ల రోడ్డు(66 ఫీట్లు) నిర్మాణానికి అంచనా వ్యయం రూ.17 కోట్లు. జాతీయ రహదారులను తలదన్నే రీతిలో ఈ రోడ్డు నిర్మాణం చేప ట్టారు. ఒక్కో చోట రోడ్డు ఎత్తు 10 నుంచి 15 ఫీట్ల వరకు ఎత్తు ఉన్నది. రోడ్డు ఎత్తు పెరగ టంతో రైతుల పొలాలు మట్టి కుప్పల య్యాయి. రైతుల పొలాల కంచెలు విరి గిపో యాయి. దారులు మూసుకు పోయాయి. ఇదేమిటని అగి డితే దిక్కున్న చోట చెప్పుకోమనే సమా ధానాలు వస్తు న్నాయి. మరీ గట్టిగా అడిగి అడ్డు కునే ప్రయత్నాలు చేస్తే పోలీస్‌స్టేషన్ మెట్టు ఎక్కాల్సి వస్తుం డి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పగిలిన పైపులైన్లు..

రోడ్డు నిర్మాణంతో పైప్‌లైన్లు పగిలిపోయాయి. పొలాల్లో కంచెలు విరిగిపో యాయి. జరి గిన నష్టాన్ని సంబం ధిత అధికారులు రికార్డుల్లో పొందుపర్చలేదు. పశువులు వెళ్లేం దుకు కిలో మీటర్‌కు ఒకటి రెండు చోట్లు బాక్స్ కల్వర్టు ఏర్పాటు చేయాల్సి ఉంది. అదేమి చేయలేదు.విషయానికి వస్తే రైతులు తమ పొలాలకు వెళ్లే దారి కరు వైది. పోయి న భూమికి, కంచె పైప్‌లైన్ల నష్టానికి పరిహారం లేదు సరి కదా పొలాలకు వెళ్లేందుకు దారి కరువైందని రైతులు కన్నీళ్లు పెట్టుకుంటున్నారు.

విద్యుదీకరణలో అధికారుల చేతివాటం..

గ్రామంలో చాలా వరకు విద్యుద్దీకరణ జరి గింది. పాత లైన్లు మార్చి కొత్త లైన్లు ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో కాంట్రాక్టర్లకు జరు గుతున్న లబ్ధి ఎక్కువని గ్రామస్తులు అంటున్నారు. పాత లైన్లు మార్చేటప్పుడు చిన్న, చిన్న మార్పులను విని యోగదారులు అడగటం సరి పోటే. దీన్ని అలుసుగా తీసుకుని లేబర్ చార్జీలంటూ రూ.లక్షల్లో వసూ లు చేస్తున్నారు. ఈ అభివృద్ధి మాటున ఖాజానాకు, విని యోగ దారునికి ఇద్దరికీ టోపి పడే పరిస్థితి ఏర్పడింది.

అధికారుల మధ్య లోపించిన సమన్వయం..

రెవెన్యూ, ఆర్‌అండ్‌బీ, విద్యుత్, మిషన్ భగీరథ అధి కారుల మధ్య సమన్వయం లోపించడంతో కొత్త కొత్త స మస్యలు తలెత్తుతున్నాయి.గ్రామానికి చెందిన చోటమోట లీడర్లు అభివృద్ధి పనుల విషయంలో పెత్తనం చెలాయి స్తుండటంతో అధికారులు మిన్నకుండి పోతున్నారనే విమ ర్శలు ఉన్నాయి. పేరుకు మాత్రమే అధికారులు రివ్యూ మీటింగ్‌లు ఏర్పాటు చేసినా..ఆశించిన మేర సత్ఫలితాలు ఇవ్వలేదని గ్రామస్తులు అంటున్నారు.విషయం ఎంత వరకు వచ్చిందంటే అధికారులు ఏదైన హామీ ఇస్తే గ్రామ స్తులు నమ్మడం లేదు.గ్రామంలో చిల్లర దేవుళ్లు అన్ని విష యాల్లో వేలు పెడుతుండ టంతో అధికారులు అభివృద్ధి కార్యక్ర మాలను చూసీ చూడనట్లు వదిలేస్తున్నారు.

ఆశతో ఎదురుచూపులు..

రోడ్డు విస్తర ణలో భూములు కోల్పోవడంతోపాటు పైప్ లైన్లు, ఫిన్సింగ్‌లకు రైతాంగం నష్ట పరిహారానికి ఎదురు చూస్తున్నారు. దసరా తర్వాత సోమవారం కొండా డ్డెప ల్లికి సీఎం రేవంత్‌రెడ్డి వస్తున్న నేపథ్యంలో భూముల నష్ట పరిహారంపై ఏదైనా ప్రకటన చేస్తారా లేదా అని రైతులు ఎదురు చూస్తున్నారు. రూ.కోట్ల విలు వైన భూములు రోడ్డు విస్తర ణలో కోల్పోయామని, పొలాలకు వెళ్లేం దుకు వీలుగా బాక్స్ కల్వర్టులు ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.

కానరాని తిప్పన్న ఆచూకీ

తిప్పన్న కోసం కుసుమూర్తి గ్రామ సమీపంలో భీమా నదిలో కొనసాగుతున్న గాలింపు చర్యలు

- భీమా నదిలో మొసలిదాడిలో మృతి చెందిన రైతు
- గద్వాల నుంచి గజ ఈతగాళ్లను రప్పిస్తామన్న స్థానిక ఎమ్మెల్యే

మాగనూరు/కృష్ణ, మే 18 : మాగనూరు, కృష్ణ ఉమ్మడి మండలంలోని కుసుమూర్తిలో భీమా నదిలో శనివారం మధ్యాహ్నం రైతు తిప్పన్నపై మొసలి దాడి చేసి నీటిలోకి తీసుకెళ్లగా ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. రాత్రయినా ఎలాంటి ప్రయోజనం లేక పోయింది. ఆదివారం సైతం ప్రైవేట్ వ్యక్తులతో గాలింపు చర్యలు చేపట్టినా ఆచూకీ లభించలేదు. ఘటన జరిగి రెండు రోజులైనా ఫారెస్ట్ అధికారులు పట్టించు కోకపోవడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఘటనా స్థలాన్ని పరి శీలించారు. గద్వాల నుంచి గజ ఈతగాళ్లను రప్పించి గాలింపు చేపడుతామని ఎమ్మెల్యే తెలిపారు.

భీమానది ఒడ్డున తిప్పన్న కోసం వేచిఉన్న గ్రామస్తులు

ముడుమాల్ వద్ద కృష్ణానదిలో నిలిచిన టిప్పర్లు

దర్జాగా దందా..

- రెచ్చిపోతున్న ఇసుక మాఫియా
- రోజుకు రూ.4లక్షల మామూళ్లు వసూలు
- పుష్కలంగా అధికార పార్టీ అండదండలు
- కృష్ణానదిని తోడేస్తున్న ఇసుకాసురులు
- నారాయణపేట జిల్లా నుంచి కర్ణాటకకు తరలింపు
- అడ్డుకుంటున్న గ్రామస్తులపై దాడులు చేస్తున్న వైనం
- అన్నీ తెలిసినా పోలీసు, రెవెన్యూ యంత్రాంగం గప్‌చుప్

మహబూ బ్‌నగర్, మే 18 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : సరి హద్దులో ఇసుక మాఫియా రెచ్చిపో తున్నది. రోజుకు రూ.4లక్షలు మామూళ్లు ఇస్తున్నా మని.. మమ్మల్ని ఎవరూ ఏం చేయలేరని ఇసుక మాఫియా బహిరంగంగా చెబుతుండడం పలు అను మానాలకు తావిస్తున్నది. ఆదివారం కృష్ణానదిలో నాలుగు హిటా చీలు 40 టిప్పర్లలో ఇసుకను నింపు తుండగా సమీప గ్రామస్తులు అడ్డుకొని ఇసుక టిప్ప ర్లను వెనక్కి పంపిం చారు. అయినా గానీ పోలీసు, రెవెన్యూ అధికారులు ఘటనా స్థలానికి రాక పోవడం కొసమెరుపు. కొన్ని రోజులుగా కృష్ణానదిలో అక్ర మంగా ఇసుక తర లిస్తున్నప్పటికీ అధికార యంత్రాంగం అటువైపు వెళ్లక పోవడం అను మానా లకు బలం చేకూరు తోంది. కర్ణాటక, తెలంగాణ సరి హద్దులో ఇసుక దందా రాత్రింబవళ్లు కొన సాగు తోంది. ప్రతిరోజూ 200 టిప్పర్లు రాత్రిపగలు తేడా లేకుండా కర్ణాటకకు పంపించి సొమ్ము చేసుకుం టు న్నారు. దీని వెనుక మక్త లకు చెందిన ఒక ప్రజాప్ర తినిధి ఉన్నట్లు ప్రచారం జరు గుతోంది. వారం రోజుల కిందట కొంతమంది యువకులు రాత్రి సమ యంలో గ్రామానికి వెళ్తుండగా, ఇసుక టిప్పర్లు అడ్డుగా రాగా, తృటిలో ప్రమాదం తప్పింది. డ్రైవ ర్లను హెచ్చరిస్తే ఇసుక మాఫియా వచ్చి ఇద్దరు యువకులపై దాడి చేసి ఫోన్లు లాక్కొని పగల గొ ట్టారు. ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. దీంతో ఆగ్రహం చెందిన గ్రామ స్తులు కృష్ణానదిలో అక్రమంగా తర లిస్తున్న ఇసు కను అడ్డుకొని టిప్పర్లను వెనక్కి పంపిం చారు. ఇంత జరు గుతున్నా తమకేమీ తెలి యదని మక్తల్ సీఐ చెప్పడం కొసమె రుపు.

మామూళ్లే రోజుకు రూ.4ల క్షలు..

ఉమ్మడి మహబూ బ్‌నగర్ జిల్లా లోని కృష్ణానదిలో ఇసుక దొంగలు పడ్డారు. అధికార పార్టీ అండ డుడ లతో ఏకంగా నదిలో రోడ్లు నిర్మించి రాత్రిం బవళ్లు అక్రమంగా కర్ణాటకకు తర లిస్తున్నారు. సుమారు నాలుగు ప్రాంతాల్లో ఈ ఇసుక దందా కొన సాగు తోంది. ఏకంగా నదిలో నాలుగు చోట్ల హిటా చీలను దింపి పెద్ద పెద్ద టిప్పర్లలో ఇసుక నింపి తరలిస్తున్నారు. వీళ్లు ఇచ్చే మామూళ్లు రోజుకు రూ.4ల క్షలని జోరుగా ప్రచారం జరు గుతు న్నది. నారాయణపేట జిల్లా కృష్ణా మండలం ముడు మాల సమీపంలో ఇసుక దందా కొన సాగుతోంది. ఎండా కాలం కావడంతో నదిలో ప్రవాహం అడుగం టింది. దీంతో ఏకంగా నదిలో రహదారి నిర్మిం చు కొని పెద్దపెద్ద టిప్పర్లలో తరలిస్తున్నారు. సమీప ప్రాంతాల్లోని రైతులను ప్రలో బ పెట్టి వారి పొలాల్లో దర్జాగా రోడ్లు వేశారు. రాత్రిం బవళ్లు టిప్పర్లు తిరు గుతుండడంతో సమీప గ్రామాల్లో దుమ్మూ, ధూళి పడు తుండగా, ఇదేమిటని ప్రశ్నిం చి వారిపై దాడులకు దిగుతు న్నారు.

ఇద్దరు యువకులను చితకబా దిన ఇసుక మాఫియా..

ఇసుక దందాకు అడ్డు వచ్చిన వారిపై దాడులకు తెగ బడుతున్నారు. ముడుమాలకు చెందిన ఇద్దరు యువకులు రాత్రి పూట గ్రామానికి వెళుతుండగా ఇసుక టిప్పర్లు వేగంగా రావడంతో ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. వెంటనే ఆ టిప్పర్లను ఆపి డ్రైవర్లను నిలదీస్తుంటే అక్కడికి చేరుకున్న ఇసుక మాఫియా ఈ ఇద్దరు యువకులపై దాడికి పాల్పడింది. వారి ఫోన్లను లాక్కొని పగుల గొట్టి ఎవ రికి చెప్పుకుంటారో చెప్పుకోండి అని బెదిరించి పం పిం చారు. ఈ విషయం గ్రామస్తులకు తెలిపి కృష్ణ పోలీస్‌స్టేషన్లో ఫి ర్యాదు చేశారు. ఫిర్యాదు చేసి వారం రోజులు గ డుస్తున్నా పోలీసు లు ఇంతవరకు చర్యలు తీసు కో లేదు. దీంతో ఆగ్ర హిం చిన గ్రామస్తులు ఆదివారం ఇసుక అక్రమ రవా ణాలను అడ్డు కు న్నారు. నదిలో ఇసుకను నింపిన టిప్పర్లను ఖాళీ చేయించి తిప్పి పంపిం చారు. ఇంత జరు గుతున్నా పోలీస్ రెవిన్యూ యంత్రాంగం మాత్రం కన్నెత్తి చూడలేదు. గ్రామ స్తులు ఫిర్యాదు చేసినా పట్టిం చకోక పోవడం పను అను మానాలకు తవిస్తోంది.

ప్రజాప్రతినిధి అండదండలతో..

నారాయణపేట జిల్లా కృష్ణ మండలంలో నదిలో ఇసుక దందా వెనుక అధికార పార్టీ నేతలు ఉన్నార న్నది బహిరంగ రహస్యం. అయితే ఇసుక దందాకు మక్త లకు చెందిన ఓ ప్రజా ప్రతినిధి అండ డుడలు ఇవ్వడంతో అధికారులు పట్టించుకోవడం లేదని తెలు స్తోంది. కృష్ణానదిలో టిప్పర్లు పెట్టి రూ.కోట్ల విలు వైన ఇసుకను తరలిస్తున్నా అటువైపు అధికా రులు కన్నెత్తికూడా చూడడం లేదు. ఈ ఇసుక మొత్తం తెలంగాణ సరి హద్దులో కర్ణాటక ప్రాం తంలో నిర్మిస్తున్న భారీ పారిశ్రామిక వాడకు తర లించి సొమ్ము చేసుకుం టున్నారు. కృష్ణ మండలం లో కర్ణాటక సరిహద్దు రెండు మూడు కిలో మీటర్ల ఉండడంతో ఇసుక మాఫియాకు కలిసి వచ్చింది.

గ్రామస్తులను బెదిరిస్తూ..

మక్తల్ నియోజకవర్గం కృష్ణ మండలంలో జరు గుతున్న ఇసుక అక్రమ రవాణా వెనుక అధికార పార్టీ నేతలే ఉన్నారనేది ఆరోపణ. నలుగురు నా యకులు ఈ ఇసుక దందా వెనక ఉన్నట్లు తెలుస్తోం ది. దీంతో అధికార యంత్రాంగం కూడా పట్టించుకోవడం లేదు. రాత్రింబవళ్లు టిప్పర్లు తిరిగి ముడుమాల్, గుడెబల్లూరు రహదారి పూర్తిగా ధ్వంసం అవుతున్నా పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ముడు మాల, ము రారిదొడ్డి, గుడెబల్లూరు గ్రామాల ప్రజ లు ఇదేమిటని ప్రశ్నిస్తే వారిపై దాడులకు తెగబడుతున్నారు. ఇప్పటివరకు దాదా పు 10మందిపై దాడులు జరిగినా పోలీ సు, రెవెన్యూ యంత్రాంగం పట్టించు కోకపోవడం విడ్డూరంగా ఉన్నది.

మాకు ఫిర్యాదు రాలేదు..

ముడుమాల్ గ్రామం వద్ద అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో కేసులు నమోదు చేశాం. పోలీసులకు మామూళ్లు ఇస్తున్నట్లు చేస్తున్న ప్రచారంలో నిజం లేదు. ముడుమాల్ యు వకులను కొట్టినట్లు తమకు ఎలాంటి ఫిర్యాదు రాలే దు. ఎవరైనా ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటాం.

– రాంలాల్,
సర్కిల్ ఇన్‌స్పెక్టర్, మక్తల్



కృష్ణానదిలో తవ్విన ఇసుక

కృష్ణానదిలో ఇసుకను తవ్వుతున్న హిటాచీ

ముడుమాల్ వద్ద టిప్పర్లను అడ్డుకుంటున్న గ్రామస్తులు

అతలాకుతలం

- అకాల వర్షానికి తడిసి ముద్దయిన ధాన్యం
- ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు వేడుకోలు

నవా బ్‌పేట, మే 18 : మండల కేంద్రంలో ఆది వారం కురిసిన అకాల వర్షానికి మార్కెట్ యార్డు లోని వరిధాన్యం తడిసి అన్న దాతలకు తీవ్ర నష్టం కలిగిం చింది. ఆదివారం మండల కేంద్రంలోని మార్కెట్‌యార్డులో టెండర్లు నిర్వహించనున్న నేప థ్యంలో వివిధ గ్రామాలకు చెందిన రైతులు పెద్ద ఎత్తున మార్కెట్ యార్డుకు వరిధాన్యం తీసు కొ చ్చారు. కొంతమంది రైతులు ధాన్యాన్ని కుప్పలు పోయగా, మరికొందరు యార్డులో ఆర బోశారు. సాయంత్రం అకస్మాత్తుగా వర్షం కురవడంతో ఆర బె ట్టిన ధాన్యం మొత్తం తడిసి ముద్దయ్యింది. కొంత మంది రైతుల ధాన్యం నీటిలో కొట్టుకు పోయింది. యార్డులోనూ కుప్పలుగా పోసిన ధాన్యం కొంత భాగం తడిసింది.

నిండా మునిగిన రైతులు

రాజోళి, మే 18 : అకాల వర్షం రైతులకు కన్నీళ్లు మిగిల్చింది. రాజోళి మండలంలోని మాన్‌దొడ్డి, పెద్ద ధన్వాడలో కొను గోలుకు తీసు కొచ్చిన 3,500 వరి ధాన్యం, రాజో ళిలో 1,500 సంచుల జొన్నలు తూ కం చేసి రెండు రోజులైనా సంచులు ఎత్తలేదు. దీం తో ఆదివారం సాయంత్రం కురిసిన అకాల వర్షంతో ధాన్యం, జొన్నలు తడిసి రైతులు నిండా మునిగారు. తూకం చేసి లారీలకు ఎత్తక పోవడంతో తాము నష్ట పో యామని, ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

పిడుగుపడి యువకుడు మృతి

దేవరకద్ర, మే 18 : పిడుగుపడి యువకుడు మృతిచెందిన ఘటన మండలంలో చోటుచేసుకు న్నది. గ్రామస్తుల కథనం ప్రకారం.. మండలంలోని గద్దెగూడెం గ్రామానికి చెందిన బత్తుల కృష్ణ య్య, సత్యమ్మ కుమారుడు దయకిరణ్ (22) జిల్లా కేంద్రంలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ప్రస్తుతం సెల వులు ఉండటంతో తండ్రికి చేదోడువా దోడుగా ఉండేందుకు పశువులను మేపేందుకు గ్రామ సమీపానికి వెళ్లాడు. ఆదివారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి పిడుగుపడి దయకిరణ్ మృతిచెందాడు.

మాన్‌దొడ్డిలో వర్షానికి తడిసిన ధాన్యం (ఇన్‌సెట్లో) నవాబ్‌పేటలో తడిసి ధాన్యం

మత్తుతో.. జీవితం చిత్తు

గంజాయికి బానిసగా యువత

- మారు పేర్లతో జోరుగా దందా
- బాధితుల్లో విద్యార్థులే అధికం
- రాయిచూర్ టూ నల్లమల సరఫరా
- చోద్యం చూస్తున్న ఎక్సైజ్, పోలీసుశాఖ అధికారులు

గంజాయి మత్తు వారి జీవితంలో చీకటిని నింపుతున్నది. అంతేకాకుండా మత్తులో లైంగికదాడులు, హత్యలు, దారిదోపిడీలే కాకుండా చివరకు ఆత్మహత్యలకు సైతం పాల్పడే స్థితికి చేరుకుంటున్నారు. విద్యాబుద్ధులు నేర్పాల్సిన విద్యాలయాల్లోకి సైతం ఈ విషపు మత్తు ప్రవేశించింది. నగరాల నుంచి పట్టణాలకు.. పట్టణాల నుంచి పల్లెలకు సైతం గంజాయి మత్తు చేరి ఎందరో కుటుంబాల్లో చిచ్చు పెడుతున్నది.

– మహబూబ్‌నగర్, మే 18

గంజాయికి బానిసై యువత మత్తుతో చిత్త వుతు న్నారు. గంజాయి మత్తుకు అలవాటుప డి ఓ యువకుడు సూసైడ్ చేసుకు నే దుకు సిద్ధమవడం మహబూబ్‌నగర్‌లో చోటుచేసుకున్నది. మహబూ బ్‌నగర్ జిల్లాలో గంజాయి ముఠా తిష్టవేసినట్లు ప్రా థమిక విచార ణలో తేలిం డి పోలీసులు సైతం చెబు తున్నారు. ప్రధానంగా కళా శాలల్లో యువత గంజా యి మత్తులో జోగుతున్నారు. అదేవిధంగా ప్రకాశం, గుంటూరు, నల్గొండ, కర్నూల్ నుంచి గంజాయి వస్తున్నట్లు సమా చరం.

మారుపేర్లతో దందా..

బాటిల్ షార్ట్, స్కోర్, స్టోరీ, జాయింట్ సెక్షన్, ఆకు పచ్చ ఇలా మారు పేర్లతో గంజాయి విక్రయిస్తూ కొ త్త తరహా దందాకు శ్రీకారం చుడుతున్నారు. ఎక్సైజ్ పోలీసులు గంజాయి విక్రేతలను, విని యోగదారు లను పట్టుకొని విచారించగా ఈ విషయాలు వెలుగు చూశాయి. మత్తు పదార్థాలు విని యోగిం చు వారే వ్యాపారులుగా మారుతున్నారు. వీరి వ్యాపారం క్ర మంగా గ్రామాలకు విస్తరించడం కలవరపెడుతోంది.

సరిహద్దు నుంచి సరఫరా..

జిల్లా సరిహద్దు ప్రాంతాల నుంచి గంజాయి సర ఫ రా అవుతున్నది. ఆర్టీసీ బస్సులు, రైళ్లలో గంజాయి రవాణా చేస్తున్నారు. ద్విచక్రవాహనాలతో సైతం రవాణా సాగిస్తున్నారు. నల్లమల ఆటవీ ప్రాంతం గంజాయి విక్ర యాలకు కేంద్రంగా మారినట్లు అను మానిస్తున్నారు. ఏపీ నుంచి ఎక్కువగా అచ్చంపేట ప్రాంతాలకు తర లిచి అక్కడి నుంచి జిల్లాలు, ఇతర ప్రాంతాలకు సరఫరా చేస్తున్నట్లు తెలుస్తు న్నది. అదేవిధంగా కర్ణాటక ప్రాంతంలోని రాయి చూర్ నుంచి కూడా గంజాయి ఎక్కువగా దిగుమతి అవుతున్నది. కొన్ని ప్రైవేట్ కళా శాలలు, ఉన్నత విద్యాక శాల్లో గంజాయి ఎక్కువ విక్రయిస్తున్నట్లు అనుమానాలున్నాయి. జిల్లా కేంద్రం శివారులో గుట్టల ప్రాంతంలో ఉన్న కళా శాల ప్రాంతంలో గంజాయి వి క్ర యాలకు ప్రత్యేక ముఠాలు ఏర్పడిన ట్లు భావిస్తున్నారు. అంతేకాకుండా కొన్ని ప్రత్యేక ప్రాంతాల్లో కూడా గంజాయి విక్రయాలు చేస్తున్న ట్లు పోలీసుల అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

వెలుగులోకి నమ్మలేని నిజాలు..

గంజాయి విక్ర యాలపై పోలీసులకు దిమ్మదిరిగే విష యాలు వెలు గులోకి వస్తున్నాయి. ఇటీవల వరుస దొంగతనాలపై దృష్టి పెట్టిన పోలీసులు కొంతమం దిని అదుపులోకి తీసుకున్న విషయం విధితమే. అయితే దొంగతనాలకు పాల్పడుతున్న వారిలో ఎ క్కువగా చదువుకుం టున్న యువకులే ఉండటం.. వారు గంజాయి మత్తులో దొంగతనాలు, గొడవలు పాల్పడుతున్నట్లు తెలిసింది. ఇటీవల మహబూ బ్‌న గ ర్‌లోని పోలీస్‌స్టేషన్‌లో దొంగతనాలపై ఓ యువ కుడిని విచారిస్తున్న పోలీసులకు సదురు యువకుడు గంజాయికి అలవాటుప డిటట్లుగా గుర్తించారు.

విక్రయాలపై పోలీసుల నిఘా..

గంజాయి ముఠాలు ఎక్కువయ్యాయి. కొన్ని ప్రాం తాలు, విద్యా సుస్థలే టార్గెట్‌గా విక్ర యాలు చేస్తు న్నారు. నల్లమల, కర్ణాటక ప్రాంతం నుంచే కాకుం డా గుంటూరు, ప్రకాశం, నల్లగొండ ప్రాంతాల నుంచి నాణ్యతలేని గంజాయిని సైతం తెచ్చి ఇక్కడ అమ్మి ఘటూ నషా ళాని క్కేస్తున్నారు.

నాలుగురు రిమాండ్..

మహబూ బ్‌నగర్ జిల్లా కేంద్రంలో గంజాయి విక్ర యిస్తున్న ఇద్దరు యువకులను రెడ్‌హ్యాండెం డ్‌గా ఎక్సైజ్ అధికారులు పట్టుకున్నారు. వీరితో 60 గ్రా ముల గంజాయి దొరి కింది. విరిని విచారించగా దమాయిపల్లి కిశోర్ అనే వ్యక్తికి గంజాయి ఇవ్వడా నికి వచ్చారు. ఈ గంజాయిని హన్వాడ మండలం లోని వేపూర్ తండాకు చెందిన కాడావత్ రాహుల్ వద్ద ప్రత్యేక అధికారులు తనిఖీలు చేయగా 290 గ్రాముల గంజాయి పట్టుబడింది. దీంతో కాడావత్ రాహుల్‌తో పాటు విక్రయిస్తున్న ఎండీ సల్మాన్, కోడి నరేశ్, కిశోర్‌పై కేసు నమోదు చేసి రిమాం డ్‌కు తర లిం చినట్లు మహబూబ్‌నగర్ ఎక్సైజ్ సీఐ వీరారెడ్డి తెలిపారు. అయితే వీరి నుంచి మొత్తం 350 గ్రాము ల గంజాయి, ఒక ద్విచక్ర వాహనం, 4 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.